## జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనికి హాజరు కావాలి


ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలు

**లింగాల,మార్చి 12 (ఆంధ్రప్రభ):** జాతీయ ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి పనికి హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శి లలిత అన్నారు. బుధ వారం మండల పరిధి లోని సురాపూర్ గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరంఉపాధి హామీ పనుల ను ప్రారంభించారు. గ్రామ సమీపంలోని జంగల్ కటింగ్ పనులకు గ్రామంలోని జాబ్ కార్డు కలిగిన కూలీలు హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ కార్డును పొందిన ప్రతి ఒక్క రు తప్పనిసరిగా ఉపాధి పనికి రావాలని సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వరి. ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్. ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు


అరెస్టు ఆయిన మాజీ సర్పచులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 12 ఆంధ్రప్రభ** మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు తమ నిరసనను తెలియజేసేందుకు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరే ఆయా గ్రామాల సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు బాలు నాయక్ అనంత ఇంద్రసేనారెడ్డి నంద్యాల మల్లారెడ్డి పర్వతాలు కాంసానిపల్లి పెద్దాపూర్ తాడూరు గ్రామాల మాజీ సర్పంచుల భర్తలు రవి కొత్త రవీందర్రావు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి


పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

**వంగూర్, మార్చి 12( ఆంధ్రప్రభ ):** వంగూరు మండలంలో పెద్ద గ్రామమైన రంగాపూర్ లో ప్రజా సమస్యలు అధికంగా ఉన్నాయని జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు చింత ఆంజనేయులు అన్నారు. ఆయన గత మూడు వారాల నుండి గ్రామంలో తిరుగుతూ ప్రజా సమస్యల గురించి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైన సిసి రోడ్ల నిర్మాణం వేయాలని ఊరు గట్టు కాలువ సమస్య ప్రజలకు ఇబ్బందిగా ఉందని ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారని ఆయన అన్నారు. రంగాపూర్ గ్రామంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు పెద్ద గ్రామమైన రంగాపూర్ పైన దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపట్టాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల రాములు గౌడ్ చింత సత్యానారాయణ రాచమల్ల శీను మర్రిపల్లి రామస్వామి మల్లయ్య కాలనీవాసులు అమృతమ్మ రమణయ్య బాలస్వామి రామచంద్రం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి


నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ సర్పంచులు

**ఉప్పునుంతల ఫిబ్రవరి 12 ఆంధ్రప్రభ):** లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడిన తమ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బుధవారం గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు సొంత పూచికత్తుపై విడుదలైన అనంతరం పెద్దాపూర్ మాజీ సర్పంచ్ భర్త బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్రావు మాట్లాడు తూగ్రామాల అభివృద్ధి కొరకు ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరిక అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం విడ్డూరమన్నారు. సుమారు రెండు సంవత్సరాలుగా తమ పెండింగ్ బిల్లుల కోసం అధికారులకు ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న స్పందన లేదన్నారు. బిల్లులు మంజూరు కాక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు వారు వెల్లడించారు గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు వారి పేర్కొన్నారు ప్రభుత్వం పెండింగ్ బిల్లులను మంజూరు చేసి ఉంటే నేడు సర్పం చులను అరెస్టు చేసే పరిస్థితి ఉండేది కాదన్నారు ఇటీవల ఏర్పడిన ప్రభుత్వం తమ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన మాజీ సర్పంచుల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అనుమానం కలుగుతుందన్నారు నేటికీ గ్రామాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో గ్రామ పాలన కుంటుపడిందన్నారు ప్రత్యేక అధికారికారులు గ్రామ సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నారని ఆయన అన్నారుప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాలు నాయక్ బొట్టు పర్వతాలు రవి కృష్ణయ్య సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి


మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

**వెల్దండ మార్చి 12 (ఆంధ్రప్రభ).** పెండింగ్ లో ఉన్న ఫీ జు రీయింబర్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలని,విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలని,వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతు విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషిచేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు.వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ నగర కార్యవర్గ సభ్యులు శివ, హరికృష్ణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రాథమిక స్థాయిలోనే తొలి మెట్టు సామర్థ్యాలను సాధించాలి


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**ఉప్పునుంతల ఫిబ్రవరి 12 ఆంధ్ర ప్రభ** ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు తొలిమెట్టు సామర్థ్యాలను సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి చంద్రశేఖర్, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పరిపల్లి,యు పి ఎస్ తాడురు,పి.ఎస్ కంసాని పల్లి, గట్టు కాడి పల్లి,పి ఎస్ బాలికల, బాలుర ఉప్పునుంతల, పి ఎస్ మర్రి పల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. పాఠశాలకు మంజూరైన నిధుల వినియోగం ,ఎఫ్ ఎల్ ఎన్ పరీక్షలు వాటికి సంబం ధించిన రికా ర్డులు, విద్యార్థుల ప్రగతి నమోదు ,రికార్డులు మధ్యాహ్న భోజన తదితర అంశాలపై పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలకు సంబంధించిన అన్ని రికా ర్డులను సంపూర్ణంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్ యు డైస్ ప్లస్ లో సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలను సందర్శించిన వారిలో కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఎంఇఓ చంద్రశేఖర్, జక్కా రామస్వామి, జగదీ శ్వర్,అయా పాఠశాలల హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం


ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**వెల్దండ మార్చి 11 (ఆంధ్రప్రభ ):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఈదమయ్య,ఈధులపల్లి సా యమ్మ ఇటీవల మృతి చెందిన విష యం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఈదమయ కుటుంబానికి 10, 000 రూపాయలు వారితో పాటుగా ఈదల పల్లిసాయమ్మ కుటుంబానికి 5,000 రూ పాయల చొప్పున వారి కుటుంబ సభ్యులకు అందజేయడమైనది బిఆర్ఎస్ కార్య కర్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. మాజీ సర్పంచ్. ఎల్ ఎన్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్.చల్ల మధుసూదన్ రెడ్డి.వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు జంగిలి ఆనంద్.శేఖర్ ముదిరాజ్. ఈదులపల్లి జగన్.జోగు రవికుమార్ వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 మార్చి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511746 | నారాయణదాస్ వెంకటేష్ | తండ్రి ఎన్.క్రిష్ణమ్మచారి | 42-99/1, సాయినగర్ కాలనీ, రామాలయం దగ్గర, సవాయిగూడెం, వనపర్తి, మహబూబ్‌నగర్, వనపర్తి, తెలంగాణ - 509103 | 27-05-2024 | 9,16,709.55 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942514425 | నారాయణదాస్ వెంకటేష్ | తండ్రి ఎన్.క్రిష్ణమ్మచారి | 42-99/1, సాయినగర్ కాలనీ, రామాలయం దగ్గర, సవాయిగూడెం, వనపర్తి, మహబూబ్‌నగర్, వనపర్తి, తెలంగాణ - 509103 | 21-12-2024 | 21,32,905.99 |
| 3. | జూబ్లీహిల్స్ | 103942514322 | నారాయణదాస్ వెంకటేష్ | తండ్రి ఎన్.క్రిష్ణమ్మచారి | 42-99/1, సాయినగర్ కాలనీ, రామాలయం దగ్గర, సవాయిగూడెం, వనపర్తి, మహబూబ్‌నగర్, వనపర్తి, తెలంగాణ - 509103 | 16-12-2024 | 9,65,764.80 |
| 4. | జూబ్లీహిల్స్ | 103942514453 | నారాయణదాస్ వెంకటేష్ | తండ్రి ఎన్.క్రిష్ణమ్మచారి | 42-99/1, సాయినగర్ కాలనీ, రామాలయం దగ్గర, సవాయిగూడెం, వనపర్తి, మహబూబ్‌నగర్, వనపర్తి, తెలంగాణ - 509103 | 24-12-2024 | 16,31,054.80 |

**వేలం తేది : 27 మార్చి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్